

నవభూమి
హైదరాబాద్
18 అక్టోబర్,2024 శుక్రవారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in



# యథేచ్ఛగా కబ్జా!

- గాజుల రామారంలో రూ.150 కోట్ల విలువ చేసే క్వారీ కబ్జా
- ప్రభుత్వ అక్రమ వెంచర్, ఓలేక్స్ అమ్మకాలు.
- 447 ప్లాట్స్ చేసి, అమాయకులకు అమ్మేసి, కోట్లు కాజేశాడు
- క్వారిలో వెంచర్ చేసిన ఘనుడు మాసూద్: బీజేపీ నేత ఆరోపణ
- ఎమ్మెల్యే అనుచరులు 9వందల ఎకరాలు కబ్జాచేసి,పేద ప్రజలకు అంటగట్టారు: బిజెపి నాయకులు ఆకుల సతీష్
- సర్వే నెంబర్:307లో ప్రభుత్వం మాయం చేసిన బిఆర్ఎస్ ఘనులు
- మొద్దు నిద్రలో రెవెన్యూ అధికారులు - జిల్లా అధికారులు
- గాజులు రామాపురంలో ప్రభుత్వ భూముల మాయా జాలం
- కోట్లు గడించిన బిఆర్ఎస్ నాయకులు- భూబకాసురులు

**ఎన్.ఎల్లారెడ్డి/కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17:(నవ భూమి (ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో సర్వేనెంబర్307, బాలయ్య కాలనీ గాజుల రామారం పరిధిలోని ఆనుకొని బిఆర్ ఎస్ ఎమ్మెల్యే వివేక్ అనుచరుడు మసూద్ 16 ఎకరాల 150 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి క్వారీ ఆక్రమించుకొని, మట్టితో నింపుకొని, రెవెన్యూ మున్సిపల్ అనుమతులు లేకుండా 477 ప్లాట్లుగా చేసి, లక్షలాది రూపాయలకు పేద ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా బిపరోక్షంగా ఓలేక్స్ లో అమ్మకం చేసే ప్రయత్నలను ఆదిలోనే అరికట్టాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వోకి పూర్తి ఆధారంతో ఫిర్యాదు చేయడం జరిగింది. సర్వే నెంబర్ 307, గాజుల రామారం, బాలయ్య కాలనీ ఆనుకొని గతంలో ప్రభుత్వం మైనింగ్ కోసం లీజు ఇచ్చిన కొండ ప్రాంతాన్ని మట్టితో చదను చేసి, దీనికి సంబంధించి 16 ఎకరాల ప్రభుత్వ స్థలంఆక్రమించుకొని,477 ప్లాట్లతో వెంచర్ వేసుకుని కావలసిన పత్రాలు తయారు చేసుకుని, ప్లాట్లుగా చూపిస్తూ పేద ప్రజలకు అమ్మడానికి బిఆర్ఎస్ నేత ప్రయత్నాలు చేయడమే కాకుండా, ఈ 16 ఎకరాల క్వారీ ప్రాంతాన్ని మట్టితో గత వారం రోజులుగా పూడ్చి వేస్తూ చదును చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే వివేకానంద అండదండలతో వారీ అనుచరులు దాదాపు 900 ఎకరాలు ప్రభుత్వ భూములు కుత్బుల్లాపూర్ పరిధిలో ఆక్రమించుకొని, అక్రమ లేఔట్ వేసి పేద ప్రజలకి అంటగట్టి ఇబ్బందులకు గురిచేసింది అందరికి తెలిసిందే. అదేవిధంగా ప్రస్తుతం సర్వే నెంబర్ 307 నందు ప్రభుత్వ భూమి 16 ఎకరాల ఆక్రమించుకొని, ఎలాంటి మున్సిపల్ -రెవెన్యూ అనుమతులు లేకుండా 477 ప్లాట్లుగా వేసుకొని, దానికి సంబంధించిన పత్రాలు లేఔట్ కాపీలు పేద ప్రజలకు చూపిస్తూ అమ్మడానికి ప్రయత్నం చేయడం వల్ల ప్రభుత్వ భూమి కొనుక్కున్న పేద ప్రజలు నష్టపోయే అవకాశం కలదు. అంతేకాకుండా ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మరొకవైపు హైడ్రా వంటి సంస్థలు ప్రజాస్తులు కాపాడ్డానికి ప్రయత్నం చేస్తున్న తరుణంలో ఇలా ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని పేద ప్రజలకి అమ్మడం వల్ల కొనుక్కొని లక్షలాది రూపాయలు నష్టపోవడం కాకుండా, ప్రభుత్వ భూములు నిర్మాణాలు చేస్తే కేసులు నమోదు అవకాశం కలదు. ప్రభుత్వ భూమి 16 ఎకరాలు దాదాపు 150 కోట్ల విలువైన ఆస్తిని అక్రమ మార్గంలో కొట్టేసి, లేఔట్ చేసి పేద ప్రజలకి అమ్మకం కోసం ప్రయత్నం చేయడం కాకుండా ప్రభుత్వ స్థలాన్ని ఎలాంటి రెవెన్యూ అనుమతులు లేకుండా లేఔట్ పత్రాలను సృష్టించి ప్రభుత్వ భూమిలో వేస్ట్ మెటీరియల్ తో పూడ్చి వేస్తూ, ప్రజా ఆస్తిని కొల్లగొట్టడానికి ప్రయత్నం చేస్తున్న టిఆర్ఎస్ నాయకుడుపై వెంటనే చర్యలు తీసుకోని, ఎక్కడైతే వెంచర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారో అక్కడ ప్రభుత్వ భూమిని పెద్ద బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ వేసి రక్షించాలని, ప్రజాస్తులు అక్రమ మార్గంలో కొన్న ప్రజలు నష్టపోకుండా ప్రచారం చేపట్టాలని,150 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, చందు, బలరాం తదితరు పాల్గొన్నారు.







## గ్రూప్ 1 మెయిన్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి

- గ్రూప్ 1 మెయిన్ పరీక్షల నిర్వహణపై
- సచివాలయం నుండి సీఎస్ వీడియోకాన్ఫరెన్స్
- పరీక్షల నిర్వహణపై అధికారులకు సమావేశం






**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**గ్రూప్ 1 మెయిన్ పరీక్షల నిర్వహణపై సచివాలయం నుండి చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టి జి పి ఎస్ సి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు తన కార్యాలయం నుండి, సెక్రటేరియట్ నుండి పాల్గొన్న డీజీపీ జితేందర్. టీజిపిఎస్సి కార్యదర్శి నవీన్ నీకోలస్. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు కర్ణన్, ముషరాఫ్ అలీ పాల్గొన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి 17,762 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాల్లో గుర్తించబడిన 27 పరీక్షా కేంద్రాలలో నియమించబడిన ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్ మెంటల్ అధికారులు, డిస్ట్రిక్ట్ అధికారులు, రూట్ ఆఫీసర్లందరికిఈ నెల 15 న సమావేశం ఏర్పాటు చేసి వారు నిర్వహించాల్సిన విధుల పట్ల సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టరు తెలిపారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు కార్యాలయము నుండి అదనపు కలెక్టరు రాధికా గుప్తా, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు.

## 23న సాయంత్రం తెలంగాణ కేబినెట్ సమావేశం

### కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై చర్చ

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:**ఈ నెల 23వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. కేబినెట్ భేటీకి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. కేబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించనున్నారు.ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత, రెవెన్యూ చట్టం, మూసీ బాధితులకు న్యాయం చేసే అంశం, వరద నష్టం, రైతు భరోసాపై చర్చించే అవకాశముంది. అన్ని వివరాలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు అందాయి.

# మోసగాళ్లకు కేరాఫ్ అడ్రసు హరీశ్

## ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయి కుమార్ ఆరోపణ




**ఖైరతాబాద్, అక్టోబరు 17 (నవభూమి ప్రతినిధి):** గాంధీభవన్ మీడియా సమావేశంలోలో మెట్టుసాయి కుమార్. ఫిషర్మెన్ కార్పోరేషన్ చైర్మన్ మాట్లాడుతూమోసగాళ్ళ కు కేరాఫ్ అడ్రస్ హరీష్ రావు అనిఅన్నారు10 ఏళ్ళలో ఎన్ని చేపలు వేసారో హరీష్ రావు ఎందుకు చెప్పడం లేదుముదిరాజ్ లకు ,బెస్తలకు పంచాయతీ పెట్టి పబ్బం గడిపారు.తలసాని, హరీష్ రావు ఫిషరీస్ డిపార్ట్మెంట్ లో కోట్లు కొట్టేసారు.నవరాత్రుల నుంచి చేప పిల్లల పంపిణీ ప్రారంభించాం..రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువు లలో చేపపిల్లల పంపిణీ జరుగుతుంది.ఫిషరీస్ డిపార్ట్మెంట్ లో జరిగిన దోపిడీ పై విజిలెన్స్ ఎంక్వరీ జరుగుతుంది.హరీష్ రావు, తలసాని పేరు చెప్పి గత పదేళ్ల లో ఎదేచ్చగా ఫ్రీ చేప పిల్లలు కాజేసారు.సిద్దిపేట, మల్లన్న సాగర్ లో హరీష్ రావు ఎన్ని చేపలు వేసారు.. చర్చకు సిద్ధమా..చర్చ గంగమ్మ పెద్దమ్మ గుడిలో పెడదామా.. సిద్దిపేట కాలేజీలో పెడదామా మీ ఇష్టం..కాంట్రాక్టర్లను పెంచి పోషించింది హరీష్ రావు.చెరువు వాతావరణ పరిస్థితులకు సంబంధం లేకుండా గత పదేళ ృగా చేపలు వేసారు..ఈ సారి మేము ప్రతీ చెరువు వాతావరణ పరిస్థితిని బట్టి ,ప్రతీ చెరువు లో ఒక్కోరకమైననాణ్యమైనచేపపిల్లలువేస్తున్నాం.చనిపోయిన 571 మందికి ఎక్స్ గ్రేషోయా ఇస్తామని సీఎం చెప్పారు.రొయ్యపిల్లల పంపిణీ లోను తలసాని, హరీష్ దోచేసారు.ఈ ఇద్దరు జైలు కెల్లడం ఖాయం.మాపై నిరాధారమైన ఆరోపణలు చేసిన హరీష్ రావు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# సిపిఎస్‌యు అధికారులతో గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ భేటీ







**హైదరాబాద్ , అక్టోబర్ 16, నవ భూమి ప్రతినిధి :** రాజ్ భవన్ లో బుధవారం నాడు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలంగాణలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల (సి. పి .ఎస్ .యు) అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ ప్రసంగిస్తూ సిపిఎస్ యు తమ పరిధిని విస్తరించి ప్రజలకు మెరుగైన పరిపూర్ణమైన సేవలు అందించాలని వ్యాఖ్యానించారు. సిపిఎస్ యు లను కేవలం ఆర్థిక సంస్థలు మాత్రమే కాకుండా వృద్ధిని నడిపించడం, ఉపాధిని సృష్టించడం, స్వావలంబన భారతదేశానికి దోహదపడడం ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడే ప్రాథమిక స్తంభాలుగా అభివర్ణించారు. "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే ప్రధాని నరేంద్ర మోడీ నినాదాన్ని ఈ సమావేశం సందర్భంగా గుర్తు చేశారు. సమ్మిళిత వృద్ధి సామాజిక అభివృద్ధిని పెంపొందించే కార్యక్రమాలకు నాయకత్వం వహించడానికి సి.పి.ఎస్ .యు లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సిపిఎస్‌యులు తమ సేవా స్ఫూర్తిని సమాజానికి విస్తరించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. వారి విజయానికి దోహదపడిన సంఘాలకు తిరిగి అందించాలని కోరారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) సహకారం అణగారిన వర్గాల జీవితాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని, సరసమైన భారతదేశాన్ని నిర్మించడంలో సహాయపడుతుందని గవర్నర్ నొక్కి చెప్పారు.

# ఆల్టోసా గ్రూప్ విలాసవంతమైన గ్లోబల్ ఇటాలియన్ ఫర్నిచర్ బ్రాండ్‌లను సరఫరా చేయడంలో మార్కెట్ లీడర్



**ఖైరతాబాద్ అక్టోబరు 17 (నవభూమి ప్రతినిధి):**ఆల్టోసా గ్రూప్ విలాసవంతమైన గ్లోబల్ ఇటాలియన్ ఫర్నిచర్ బ్రాండ్‌లను సరఫరా చేయడంలో మార్కెట్ లీడర్. ఇటీవల, మేము భారతదేశం మధ్యప్రాచ్యం కోసం బ్రోంబాల్‌తో భాగస్వామ్యం చేయడం ద్వారా విలాసవంతమైన విండో స్పేస్‌లోకి విస్తరించాము. బ్రోంబల్ విండోస్ స్టెయిన్‌లెస్ స్టీల్, కోర్టెన్ స్టీల్ మరియు బ్రాస్ వంటి ప్రీమియం మెటీరియల్‌లను ఉపయోగించడం కోసం ప్రసిద్ధి చెందింది, ముగింపు, పరిమాణం మరియు ఆకృతిలో వారి సృజనాత్మక ఎంపికల కోసం వాటిని ఆర్కిటెక్ట్‌ల ఆనందాన్ని కలిగిస్తుంది. అదనంగా, ఈ వర్గంలో హరికేన్ ధృవీకరణలు కలిగిన ఏకైక ఉత్పత్తి బ్రోంబల్.మేము బ్రోంబల్ ప్రధాన కార్యాలయ మార్గదర్శకాలను అనుసరించి, సైట్ నిర్వహణ, ఇన్‌స్టాలేషన్ మరియు అమ్మకాల తర్వాత మద్దతుతో సహా బ్రోంబల్ ఉత్పత్తి సేవల కోసం సమగ్ర సాంకేతిక సెటప్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేసాము. అదే నాణ్యత నైపుణ్యం భారతీయ మరియు మధ్యప్రాచ్య మార్కెట్‌లో అందించబడుతుందని నిర్ధారించుకోవడానికి అల్టోస్సా బృందం ఇటలీలో శిక్షణ పొందింది.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సుభాష్ నగర్ టీటీసీఎస్ కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 17:(నవభూమి ప్రతినిధి):** నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంతటి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులకు శ్రీశైలం గౌడ్, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు కర్రెగోని రాజేష్, జె.నరసింహ గౌడ్,ఎం.నాగభూషణం, పద్మజ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ల కాలనీవాసులు కూన శ్రీశైలం గౌడ్ గారిని కలిసి కాలనీ,బస్తి సమస్యలను వారి దృష్టి తీసుకువచ్చారు.

## రెడ్ క్రాస్ సొసైటీ మామిడి బీమ్ రెడ్డి ఆధ్వర్యంలో వరల్డ్ ఫుడ్ డే



**ఖైరతాబాద్ అక్టోబర్ 17 (నవభూమి ప్రతినిధి):** హైదరాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ, కార్యాలయంలో మామిడి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో, వరల్డ్ ఫుడ్ డే సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఆహారం, దాని ప్రాముఖ్యత గురించి, ఆహారాన్ని వృధా చేయకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఆహారం అవసరము, వృధా చేయడంవల్లకలిగేదుష్ప్రభావాలను గురించి, పోషకాలు కలిగిన ఆహారం గురించి, ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది,వినియోగదారులను చైతన్యం చేయడంలో ఆహార అవసరాల నుంచి తెలియజేయడంలో, రెడ్ క్రాస్ సొసైటీ ముందు ఉంటుందని భీమ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఉద్యమ నాయకులు శంకర్ లాల్ చౌరాస్య, కె విశ్వేధర్ రాజు, డాక్టర్ హరిప్రియ రెడ్డి, శిల్పా రెడ్డి, స్వర్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, అక్టోబర్ 17, నవ భూమి ప్రతినిధి.**గ్రూప్ 1 మెయిన్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి. తన కార్యాలయం నుండి పాల్గొన్న చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు . సెక్రటేరియట్ నుండి పాల్గొన్న డీజీపీ జితేందర్. కార్యదర్శి నవీన్ నీకోలస్. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు,అధికారులు కర్ణన్, ముషరాఫ్ అలీ. పాల్గొన్నారు.

# పోరాటాల పోతుగడ్డ మీద పుట్టిన అడవి తల్లి ముద్దుబిడ్డ!



**హైదరాబాద్, అక్టోబర్ 17, నవ భూమి ప్రతినిధి:**దేశం గర్వించదగ్గ గిరిజన తిరుగుబాటు వీరుడు ! గోండు బెబ్బులి ..కుమురం భీం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు!ఉద్యమ బాటలో..ఉజ్వల ప్రగతి దారిలో జల్ ..జంగల్ ..జమీన్ నినాదమే స్ఫూర్తిగా కొమురం భీం ఆశయాల అడుగు జాడల్లో పయనించాం!కొండల్లో..కోనల్లో వున్న ప్రతి గూడేనికి, తండాకు స్వచ్ఛమైన మంచినీళ్ల సరఫరాతో విష జ్వరాల చావుల నుంచి విముక్తి4 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములపై హక్కులు కల్పిస్తూ.. అడవి బిడ్డలకు పట్టాభిషేకంమావనాటే మావరాజ్ .. స్వరాష్ట్రంలో నెరవేరిన మా గూడెంలో మా తండాలో మా రాజ్యం ఆకాంక్ష.. 2,471 గిరిజన పంచాయతీల్లో ఎగిరిన స్వయం పాలనా జెండా. అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం సముచిత వాటా దక్కేలా ..గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతూ చరిత్రాత్మక నిర్ణయం!188 గురుకుల పాఠశాలలు..125 గురుకుల ఇంటర్ కాలేజీలు..22 గురుకుల డిగ్రీ కళాశాలలతో అడవి బిడ్డల విద్యా వికాసానికి నిబద్ధతతో కృషి.అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ తో విదేశీ చదువుల కలలు సాకారం.గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన సీఎంఎస్టీఈఐ స్కీం.మహనీయుడు కుమురం భీం పేరుతో..కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు.హైదరాబాద్ నడిబొడ్డున గిరిజన అస్తిత్వ రెపరెపలు..కుమరం భీం ఆదివాసీ భవన్..సేవాలాల్ బంజారా భవన్ల నిర్మాణం గిరిజన సంస్కృతికి గొప్ప గౌరవం..సమ్మక్క సారక్క జాతర.. నాగోబా.. జంగుబాయి.. చెంచుల బౌలాపూర్..ఎరుకల నాంచారమ్మ..గాంధారి మైసమ్మ..కొలాం పండుగలకు భారీగా నిధులు..అధికారికంగా నిర్వహణ అస్తిత్వ ఉద్యమాలకు..ఆత్మగౌరవ పోరాటాలకు నిత్య ప్రేరణ అందించే రణధీరుడు కొమురం భీమ్ కు జోహార్లు.

## గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16:(నవభూమి ప్రతినిధి)**మధ్యతరగతి కుటుంబంలో పుట్టి గురుకుల పాఠశాలలో సీట్లను పొంది ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలువగా గురుకుల పాఠశాలలో చదివి ఉన్నటవిద్యలో రాణించిన వారిని కేటిఆర్ అభినంద కుత్బుల్లాపూర్ 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ లో నివాసముండే మధ్యతరగతి కి చెందిన రాగి రామకృష్ణ ముదిరాజ్, లావణ్య దంపతులు జిరాక్స్ వ్యాపారం నిర్వహించుకుంటూ ముగ్గురు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి స్వాతి, తరుణ్ తేజ్, శ్వేత అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉన్నత విద్యతో కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలనే దృఢ నిశ్చయంతో. రాగి స్వాతి అంకిరెడ్డిపల్లి గర్ల్స్ గురుకుల క్యాంపస్ లో ఆరవ తరగతి సీటు పొంది అక్కడే ఇంటర్మీడియట్ వరకు చదివి ఏ గ్రేడ్ తో జేఎన్టీయూ, సంగారెడ్డిలో బీ.టెక్ సిఎస్ఎం సీటు సాధించింది .

అదేవిధంగా తరుణ్ తేజ్ తుర్కపల్లి క్యాంపస్ లో ఏడవ తరగతి సీటు సాధించి అక్కడే పదవ తరగతి పూర్తిచేసుకుని, మహేశ్వరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి బిజయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ సీటు సాధించాడు. చిన్న కూతురు అయిన రాగి శ్వేత కుత్బుల్లాపూర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి లో సీటు సాధించి అక్కడే పదవ తరగతి పూర్తి చేసుకోగా, ప్రస్తుతం ఘట్కేసర్ లోని గురుకుల గర్ల్స్ క్యాంపస్ నందు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తుంది.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును రూపొందించు కోవాలనుకునే నిరుపేద విద్యార్థుల కలలను నెరవేర్చాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గురుకుల పాఠశాల సంఖ్యను పెంచి పౌష్టికాహారంతో కూడిన విద్య అందించారని, అలాంటి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన మీరు భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలన్నారు.

# గ్రూప్-1 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి



హైదరాబాద్, అక్టోబర్ 17 , నవ భూమి ప్రతినిధి ఈనెల 21 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు జరిగే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో నేడు సచివాలయం నుండి వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి సమీక్షించారు. తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం నుండి కమీషన్ చైర్మన్ డా. మహేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొనగా, సచివాలయం నుండి డీజీపీ జితేందర్, కమీషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండి ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతుండగా, దీనికోసం 46 పరీక్షా కేంద్రాలను హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఏర్పాటు చేశామని వివరించారు. ఈ పరీక్షలు నిర్వహించే అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు, విస్తృత స్థాయిలో సీనియర్ అధికారులతో పర్యవేక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు నేరుగా ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారని, సంబంధిత పోలీస్ కమీషనర్లు కూడా తగు బందోబస్తు ఏర్పాట్లను చేపడుతారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఏవిధమైన స్వల్ప సంఘటనలు జరుగకుండా అత్యంత అప్రమత్తంగా ఈ పరీక్షల నిర్వహణా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ చైర్మన్ డా. ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, 2011 సంవత్సరం అనంతరం గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని, కొన్ని సంవత్సరాల అనంతరం జరిగే ఈ పరీక్షల నిర్వహణలో ప్రతీ అంశంలోనూ అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా ఆక్టివ్ గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని, ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి అన్నారు. గ్రూప్ -1 జరిగే అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృతమైన బందోబస్తు తోపాటు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేందుకు అన్ని చర్యలు చేపట్టామని డీజీపీ జితేందర్ తెలిపారు. టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ మాట్లాడుతూ, హైదరాబాద్ జిల్లాలో 8 , రంగారెడ్డి జిల్లాలో 11 , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 మొత్తం 46 కేంద్రాలలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీ లను ఏర్పాటు చేసి, టి జి పి ఎస్ సికార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ప్రతి స్టెప్ లోనూ కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలు అందచేశామని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు, మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే, 85 శాతం అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకున్నారని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ఒక గంటను అదనంగా కేటాయిస్తున్నట్టు చెప్పారు. ఎవరికైతే పరీక్ష రాయడానికి సహాయకులు (స్క్రైబ్ ) అవసరమో, ఆ అభ్యర్థుల హాల్ టికెట్లపై ప్రత్యేకంగా పేర్కొనడం జరిగిందని, స్క్రైబ్ ల సహాయంతో పరీక్షలు వ్రాసే వారికి ప్రత్యేకంగా 4 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి వెల్లడించారు. అన్నిపరీక్షా కేంద్రాల 46 వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తెలిపారు. నిరంతరం విద్యుత్ సరఫరా అందించేవిధంగా చర్యలు చేపట్టినట్టు, ఇందుకుగాను ముగ్గురు సి.ఈ లు పర్యవేక్షిస్తారని ఎస్పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ అన్నారు. అన్ని కేంద్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# ఊపా చట్టాన్ని రద్దు చేసి రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యాలి

## సిపిఐ కుత్బుల్లాపూర్ కార్యదర్శి ఉమా మహేష్







**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 17:(నవభూమి ప్రతినిధి)** ఉపా చట్టాన్ని రద్దు చేసి,రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యాలని కోరుతూ నేడు సిపిఐ హైదరాబాద్ సమితి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ లో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం ఒక దోషికి శిక్ష పడకున్న నిర్దోషికి మాత్రం శిక్ష పడకూడదు అని చెబితే నేటి పాలకుల, మరియు న్యాయవాదుల చర్యల వల్ల ఊపా చట్టం వల్ల ఢిల్లీ ప్రొఫెసర్ సాయిబాబా కు 10 సంవత్సరాలు నేరం చేయకున్నా జైల్లు శిక్ష వెయ్యడం మనిషికి బతికి ఉండే సహజమైన హక్కునుకూడానిరకరించిందని అన్నారు. సొంత తల్లి చనిపోతే చివరి చూపును కూడా నిరకరించడం అనగరికమైన చర్య అని,అదే రేపిస్టు డేరా బాబాకు నేరం రుజువై శిక్ష పొందుతున్న వాడికి ఎన్నికలసమయంలోరాజకీయాలతో సంబంధం లేకున్నా 4 సార్లు పేరోల్ ఇచ్చి బయటకు పంపండం చూస్తుంటే బీజేపీ ప్రభుత్వం,చట్టం ఎవరికి చుట్టమో తెలుస్తుందని ఎద్దేవ చేశారు.అలాగే 90శాతం వైఖల్యం ఉన్న వ్యక్తిని అండా సెల్ లో వేసి,కరోనా వచ్చినా కనీసం హాస్పిటల్ కు కూడా పంపించకపోవడం చట్టం,న్యాయం ప్రజల కోసం ఉద్యమించేవారికి,రాజకీయం,డబ్బు ఉన్నవాడికి ఒకలా పనిచేస్తుందని,ఇలాంటి క్రూరమైన చట్టాలను వెంటనే రద్దు చెయ్యాలని,రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు హరినాథ్,శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు ,రవి,సామెల్,రాములు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన జిహెచ్ఎంసి అధికారులు



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 17:(నవభూమి ప్రతినిధి )** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీ, ద్వారక నగర్ వివిధ కాలనీలు రోడ్ల మరమ్మత్తు కార్యక్రమం పరిశీలిస్తున్న జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ డిఈ పాపమ్మ , ఏఈ మల్లారెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ దావూద్ ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ మహమ్మద్ జాకీర్ , సీనియర్ నాయకులు బి కిషోర్ చారి , నార్లకంటి రమేష్ యాదవ్ , చెరుకుపల్లి కాలనీ అధ్యక్షులు మీసాల రాములు జనరల్ సెక్రెటరీ సూరిబాబు, కేకేసి కుత్బుల్లాపూర్ వెండర్స్ జనరల్ సెక్రెటరీ నాగార్జున రావు , తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్









**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 17: (నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు వినతులు, ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగాస్పందించారు.

### విజయవాడ జాతీయ రహదారిపై

# ఫుట్ ఓవర్ బ్రిడ్జిల సర్వే

### - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



**ఎల్బీనగర్–నవభూమి ప్రతినిధి :** ఆర్ అండ్ బి ట్రాఫిక్ ల్యాండ్ ఆర్డర్ పోలీసు అధికారులు కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల సహకారంతోమన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని జాతీయ రహదారిపై సులభంగా రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం కొరకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో కలిసి జాతీయ రహదారి ఎం.వి.ఆర్ కాంట్రాక్టర్ వారికి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బుధవారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఢిల్లీలోని రోడ్డు రవాణా మరియు రహదారుల కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ ని స్వయంగా కలిసి 40.00 కోట్ల నిధులతో నిర్మించే అండర్ పాసులను మల్కాజ్గిరి పార్లమెంట్ - ఎల్బీనగర్ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పిల్లర్స్ తో ఫ్లైఓవర్లు నిర్మించాలని 350 కోట్లు మంజూరు చేయాలని, అదేవిధంగా ఎల్.బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్,హయత్ నగర్, వనస్థలిపురం మరయు భగ్యలత ప్రధానమైన ప్రాంతాలు కాబట్టి అటు ఇటు రోడ్డు దాటే ప్రజలకు కూడా ఇబ్బంది కావద్దని కేంద్ర మంత్రి కి వివరించడంతో ఈరోజు ఉదయం ఎం.వి.ఆర్ కాంట్రాక్టర్ కు సంబంధించిన అధికారులు స్వయంగా వచ్చి పోలీస్ అధికారాలు,స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులు ప్రజల సౌకర్యార్థం సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు,లిఫ్ట్ తో కూడిన నిర్మాణం కొరకు భాగ్యలత సి ఆర్ ఐ డి ఏ ముందు, హెచ్డిఎఫ్సి బ్యాంక్ లెక్చరర్స్ కాలనీ ముందుబ్రిడ్జను ఏర్పాటు చేసేందుకు సర్వే చేసి నిర్ణయించడం జరిగిందని అన్నారు. అండర్ పాస్ ఫ్లైఓవర్లు తక్కువ బడ్జెట్ తో నిర్మించడం వలన స్థానిక ప్రజలకు వ్యాపారస్తులకు చాలా ఇబ్బంది కలుగుతుందని పనమ వనస్థలిపురం వద్ద 25–జూన్ 2024 రోజున నేను వెళ్లి స్వయంగా స్థానిక బిజెపి నాయకులతో కలిసి నిర్మించే పిల్లర్ ను నిర్మించొద్దని అడ్డుకొని మన స్థానిక మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి చెప్పినప్పటి నుండి తన ప్రత్యేక చొరవతో ఇప్పటివరకు రెండు నుండి మూడుసార్లు కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ ని కలిసి 40 కోట్లతో ఉన్న నిధులను 300 కోట్లు మంజూరు చేయించి మల్కాజ్గిరి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాతీయ రహదారిపై అటు–ఇటు రోడ్డు దాటేందుకు వాహనదారులు ప్రధానంగా రోడ్డు క్రాస్ చేసేందుకు 2 నుండి 3 కిలోమీటర్ల దూరం యు టర్న్ ల వలన మరియు వ్యాపారస్తులు నష్టపోతారని ఆలోచనతో ప్రజలు పడే ఇబ్బందులను ఆలోచించి పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్లు నిర్మించాలని ప్రత్యేకంగా కోరినందుకు ఎప్పటికీ ఎల్.బి నగర్ మన్సూరాబాద్ డివిజన్ మరియు హయత్ నగర్ ప్రాంత ప్రజలందరూ రుణపడి ఉంటారని తెలియజేస్తూ వారికి మా హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, ఏసీ పి నవీన్ రెడ్డి,సీ ఐ లు గట్టు మల్ల, ఆర్ అండ్ బి అధికారులు డి ఈ వెంకటేశ్వర రెడ్డి, ఏ ఈ శరత్ మరయు జాతీయ రహదారి నిర్మాణ ఎన్ వి ఆర్ కాంట్రాక్ట్ కు సంబంధించిన అధికారులు మరియు స్థానిక కాలనీవాసులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో స్వయంభు సిల్క్స్ గ్రాండ్ ఓపెనింగ్




**హైదరాబాద్–నవభూమి:** స్వయంభు సిల్క్స్ వారుప్రతి థ్రెడ్ ఒక కథ చెబుతుందిమేము మా స్టోర్‌ని ప్రారంభిస్తున్నాము అని మేనేజింగ్ డైరెక్టర్ చంద్రిక జెలియజేశారు ఈ రోజు నుండి దీపావళి వరకు ప్రత్యేక అపర్స్ ఉన్నాయని చెప్పారు25000 వెలుకొనుకోలుపై 1/2 గ్రాము గోల్డ్ కాయిన్ పొందండి. 50000 వెలు కొనుగోలు పై 1 గ్రాము బంగారునాణెంపొందండి. 1,00,000/- 2గ్రా రూ. కొనుగోలు విలువపై 2 గ్రాము గోల్డ్ కాయిన్ పొందండి. మా ప్రత్యేకత కలర్ డిజైన్ కస్టమర్ అభిరుచికి దగ్గరగా చేసి ఇయ్యటం.జరుగుతుంది కంచి పట్టు చీరలు ఉన్నవి దగ్గర 2000 నుండి లక్ష రూపాయల ధరలలో చీరలు తోరుకుతాయను చెప్పారు ఆపర్స్ కూనిబంధనలు షరతులు వర్తిస్తాయి

## దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 17:(నవభూమి ప్రతినిధి)**మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకోవాలని నిర్ణయించినారు, ఈరోజు దుండిగల్ మున్సిపల్ చైర్ పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ మున్సిపల్ ఆఫీస్ నందు మహర్షి వాల్మీకి గారి పటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుము పద్మారావు , మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు , మేనేజర్ ఎస్ సునంద, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిబాబా 40వ సమాధి ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేష్ ముదిరాజ్

## సాయి ఫ్రెండ్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఉత్సవాలు









**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**గురువారం రోజు ముషీరాబాద్ డివిజన్ కావాడిగుడ తాళ్ల బస్తి లోని సాయిబాబా మందిరం నందు సాయిబాబా 40వ సమాధి ఉత్సవాల ప్రత్యేక పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగేష్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో నిర్వాకులు మహేష్ గౌడ్ మరియు శ్రీ సాయి ఫ్రెండ్స్ అసోసియేషన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేక్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 17:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు 61 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, పార్కు సుందరీకరణ, ఓపెన్ జిమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా 10వ వార్డులో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కు సుందరీకరణ, 14వ వార్డులో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ ఏర్పాటు, 15వ వార్డులో 17 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం, 17వ వార్డులో 24 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, తెల్ల కృష్ణవేణి వినోద్ కుమార్, దప్పు కిరణ్, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ మధు సూధన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి, డిఈ నరేష్, కో-ఆప్షన్స్ సభ్యులు జంగాల వెంకటేష్, సీనియర్ నాయకులు బూర్గుబావి సత్యనారాయణ, భూ లక్ష్మణ్, మధు యాదవ్, గిరి, రఘునాథ్, సుదర్శన్, రమేష్, చింత యాదవ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 350 జావా 42 ఎఫ్‌జెని ఆవిష్కరించిన జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్, డెలివరీలతో పండుగ స్ఫూర్తిని పెంచుతుంది



**ఖైరతాబాద్ అక్టోబరు 17 (నవభూమి ప్రతినిధి):**

తెలంగాణలో 350 జావా 42 ఎఫ్‌జెని ఆవిష్కరించిన జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్, డెలివరీలతో పండుగ స్ఫూర్తిని పెంచుతుంది మరోమారు విభాగంలో సంచలనం సృష్టిస్తున్న జావా, ప్రారంభ ధర రూ. 1.99 లక్షలు (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ), డిజైన్, పనితీరు మరియు ధర యొక్క ట్రినిటీని అందిస్తుంది 42, 42 బాబర్ మరియు ఇప్పుడు 42 ఎఫ్‌జె తో '42 లైఫ్' సిరీస్‌ను విస్తరిస్తుంది.రోడ్డు పై ఆకర్షణీయమైన ప్రయాణం : పెద్దదైన వీల్‌బేస్, అధిక గ్రౌండ్ క్లియరెన్స్ విభాగంలో మొట్టమొదటి సారిగా బ్రష్డ్ అల్యూమినియం ట్యాంక్ ప్యానెల్స్మేరుగైన ఆకర్షణీయతతో సరికొత్త మస్కులర్ నియో-క్లాసిక్ డిజైన్ ప్రత్యేకమైన సౌండ్‌ట్రాక్‌తో కొత్త అప్‌స్వేప్ట్ ఎగ్జాస్ట్‌బీ పూర్తి ఎల్‌ఈడి లైటింగ్‌ఈ శ్రేణిలో అత్యున్నత పనితీరు కోసం కొత్త 350 ఆల్ఫా2 ఇంజన్నూతన ప్రమాణాలను నిర్దేశించే నియంత్రణ మరియు ఈ శ్రేణిలో అత్యుత్తమ బ్రేకింగ్‌ఐదు అద్భుతమైన రంగులు మరియు బహుళ క్లాడింగ్ ఎంపికలతె భారతదేశంలో 'నియో-క్లాసిక్' మోటర్‌సైకిల్ విభాగానికి మార్గదర్శకులైన జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్, జావా "42 లైఫ్" శ్రేణికి సరికొత్త జోడింపుగా ఈరోజు తెలంగాణాలో సరికొత్త 350 జావా 42 ఎఫ్‌జెని పరిచయం చేసింది. బ్రాండ్ వ్యవస్థాపకుడు ఫ్రాంటిసెక్ జానెసిక్‌కి నివాళులర్పించిన ఈ ఆవిష్కరణ, జావా 42 సిరీస్‌కి మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఇది ఇప్పటికే 42 మరియు 42 బాబర్ వంటి మోడళ్లతో రైడర్‌లనుఆకర్షించింది కొనసాగుతున్నఉత్సాహభరితమైన వేడుకల మధ్య, బ్రాండ్ కొత్త మోటర్‌సైకిల్ డెలివరీల ప్రారంభాన్ని గుర్తుచేసుకుంటూ, ఈ ప్రాంతంలోని తమ అభిరుచి గల కస్టమర్‌లకు బైక్ తాళాలను అందజేసింది. కొత్త మోటర్‌సైకిళ్ల తొలి బ్యాచ్ డెలివరీని యజమానులు తీసుకోవడంతో తెలంగాణలో ఉత్సాహం నెలకొంది.జావా మోటర్ సైకిల్స్ కు వస్తోన్న ఆదరణ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మూసాపేట్, బంజారాహిల్స్ మరియు మలక్‌పేట సహా పలు ప్రాంతాలలో పన్నెండు డీలర్‌షిప్‌లను కంపెనీ ఏర్పాటు చేసింది. ఇంకా, కొత్తగూడం, గద్వాల్ మరియు షాద్‌నగర్‌లలో మూడు జావా యెజ్డీ కేఫ్‌లను ప్రారంభించే ప్రక్రియలో బ్రాండ్ ఉంది. ఈ జోడింపులు రాష్ట్రవ్యాప్తంగా బ్రాండ్ విక్రయాలు మరియు సేవా నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరింపజేయనుంది." 2024 జావా 42 మోటర్‌సైకిల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి మా డిజైన్-నేడ్ విధానాన్ని ప్రతిబింబిస్తుంది" అని జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్ సహ వ్యవస్థాపకుడు అనుపమ్ థరేజా అన్నారు. "మేము పనితీరు, శైలి మరియు ఖచ్చితత్వం యొక్క అద్భుతమైన సమ్మేళనాన్ని రూపొందించడానికి 'ధర-పనితీరు' సరిహద్దులను ముందుకు తీసుకువెళ్ళాము. భారతదేశంలో నియో-క్లాసిక్స్ యొక్కమార్గదర్శకులుగా, 42 ఎఫ్‌జె మా ఛాలెంజర్ స్ఫూర్తినిమరియువైవిధ్యమైన లక్ష్యం ప్రదర్శిస్తుంది. ప్రస్తుతం కొనసాగుతున్న పండుగలతో పాటు , బహిరంగ రహదారిపై ప్రేమ మరియు సాహస స్ఫూర్తితో కూడిన సమాజాన్ని ఒకచోట చేర్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ సంప్రదాయం, భాగస్వామ్య అనుభవాలు మరియు తాజా విడుదల జావా 42 లైఫ్ సిరీస్ యొక్క నిజమైన స్ఫూర్తిని గ్రహిస్తుంది.." అని అన్నారు. ఈ మోటర్‌సైకిల్ పేరు జావా యొక్క దూరదృష్టి గల వ్యవస్థాపకుడు ఫ్రాంటిసెక్ జానెసిక్ నుండి ప్రేరణ పొందింది, ఇది నేటి మోటర్‌సైకిల్ ప్రేమికులకు ఆకర్షణీయమైన, ఆధునిక సవారీ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో ఉంది. శ్రేణికి ఈ జోడింపుతో, జావా 2024లో ఈ విభాగానికి కొత్త ప్రమాణాలను నిర్దేసించటానికి డిజైన్, పవర్, ప్రెజెన్స్ మరియు అత్యాధునిక సాంకేతికతను మిళితం చేయడం ద్వారా పెద్ద పురోగతిని సాధించింది.ఉత్పత్తి ముఖ్యాంశాలు:అద్భుతమైన డిజైన్ భాష350 జావా 42 ఎఫ్‌జె, క్లాసిక్ జావా డిఎన్ఏను సమకాలీన నైపుణ్యంతో కలుపుతుంది. నియో-క్లాసిక్ మోటర్‌సైకిల్‌ను మూర్తీభవిస్తుంది. అనోడైజ్డ్, బ్రష్డ్ అల్యూమినియం ఫ్యూయల్ ట్యాంక్ క్లాడింగ్ దీనిలో ప్రత్యేకంగా కనిపించే అంశం మాత్రమే కాదు ఈ విభాగంలో తొలిసారి. ఈ ఫినిష్, బైక్ యొక్క ఆకర్షణను పెంచుతుంది మరియు వివిధ రంగు ఎంపికలు మరియు జావా బ్రాండింగ్ ఎంపికల ద్వారా వ్యక్తిగతీకరణను అనుమతిస్తుంది.ట్యాంక్ క్లాడింగ్‌కు అనుబంధంగా అల్యూమినియం హెడ్‌ల్యాంప్ హోల్డర్ మరియు గ్రాబ్ హ్యాండిల్స్, అల్యూమినియం ఫుట్ పెగ్‌లు ఉన్నాయి. ఈ అద్భుతాలు, ఆధునిక హస్తకళను స్వీకరించేటప్పుడు జావా వారసత్వాన్ని గౌరవించే ఒక సమన్వయ రూపకల్పనకు దోహదం చేస్తాయి.42 ఎఫ్‌జె యొక్క ఐకానిక్ కర్వ్స్ మరియు విలక్షణమైన సిల్హౌట్ దాని గొప్ప వారసత్వానికి నివాళులర్పిస్తాయి. ఆఫ్-సెట్ ఫ్యూయల్ క్యాప్ ట్యాంక్ డిజైన్‌కు ప్రత్యేకమైన స్పర్శ ని జోడిస్తుంది. ప్రీమియం స్టిచింగ్‌తో కూడిన వెడల్పాటి ఫ్లాట్ సీటు స్టైల్‌ను కొనసాగిస్తూ రైడర్ సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది. ఆధునిక ఫీచర్లలో అప్‌స్వెప్ట్ ఎగ్జాస్ట్, సిగ్నేచర్ జావా సౌండ్ అందిస్తుంది మరియు పూర్తి -ఎల్‌ఈడి లైటింగ్ ప్యాకేజీ ఉన్నాయి. పూర్తి డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ మరియు యుఎస్బి ఛార్జింగ్ పోర్ట్ రైడర్-ఫోకస్డ్ ఎలిమెంట్‌లను చుట్టుముట్టాయి, ప్రస్తుత సాంకేతికతతో సాంప్రదాయ సౌందర్యాన్ని మిళితం చేస్తుంది.350 జావా 42 ఎఫ్‌జె యొక్క డిజైన్, పనితనం పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది, ఇది క్లాసిక్ మోటర్‌సైకిల్ ప్రేమికులు మరియు సమకాలీన ఫీచర్లను ప్రశంసించే వారిని ఆకర్షించే రైడింగ్ అనుభవాన్ని సృష్టిస్తుంది.బలీయమైన ఇంజిన్ మరియు పనితీరుజావా 42 ఎఫ్‌జె యొక్క హృదయంలో కొత్త అత్యాధునిక 350 ఆల్ఫా2 ఇంజన్ ఉంది. ఈ పవర్‌హౌస్ ఆకట్టుకునే 29.2 పీఎస్ మరియు 29.6 ఎన్ఎంని అందిస్తుంది, ఇది సాటిలేని యాక్సలరేషన్ , స్మార్ట్ గేర్-ఆధారిత మ్యాపింగ్ మరియు ఏ %డ%ఎస్ క్లచ్ టెక్నాలజీతో కూడిన స్లిక్ సిక్స్-స్పీడ్ గేర్‌బాక్స్ కలిగి ఉంది. నియో-క్లాసిక్ విభాగంలో ఒక బలీయమైన శక్తిగా, అద్భుతమైన పనితీరును అందించడానికి 42 ఎఫ్‌జె రూపొందించబడింది.

ఉన్నతమైన నిర్వహణ కోసం డబుల్ క్రెడిల్ ఫ్రేమ్‌పై 42 ఎఫ్‌జె రూపొందించబడింది, హైవే స్థిరత్వం మరియు నియంత్రణ కోసం పెద్దదైన , 1440 %ఎం% వీల్‌బేస్‌తో జత చేయబడింది. ఈ విభాగంలో అత్యుత్తమంగా 178 %ఎం% గ్రౌండ్ క్లియరెన్స్‌తో, 42 ఎఫ్‌జె ఎక్కడికైనా వెళ్లే సాహసాలకు అత్యుత్తమమైనది. డ్యూయల్-ఛానల్ ఏబిఎస్, పెద్ద డిస్క్ బ్రేక్‌లతో కలిపి, ఖచ్చితమైన స్టాపింగ్ పవర్‌ని అందిస్తుంది, రైడర్ భద్రత మరియు విశ్వాసాన్ని గణనీయంగా పెంచుతుంది. ట్యూబ్‌లెస్ టైర్‌లతో కూడిన ప్రీమియం డైమండ్-కట్ అల్లాయ్ వీల్స్ రైడర్ కు సౌలభ్యానికి జోడిస్తాయి. 42 జీవితాన్ని అన్వేషించడంనూతన 350 జావా 42 ఎఫ్‌జె అనేది బ్రాండ్ యొక్క నియో-క్లాసిక్ శ్రేణిలో సరికొత్త జోడింపు, ఇది అమితాదరణ పొందిన 42 మరియు 42 బాబర్‌లతో చేరింది మరియు ఈ పవర్ మరియు ఫీచర్-ప్యాక్డ్ ఆఫర్‌తో చాలా త్వరగా తన స్వంత అభిమానులను సంపాదించుకోవడానికి సిద్ధంగా ఉంది.జావా 42 ఎఫ్‌జె ప్రీమియం రంగుల శ్రేణిలో అందుబాటులో ఉంది, దీని ప్రారంభ ధర రూ.2,02,142 (ఎక్స్-షోరూమ్ తెలంగాణ).అన్ని వేరియంట్‌లకు సంబంధించిన వివరణాత్మక ధర దిగువన ఉంది:మోడల్ వేరియంట్ రంగు ధర (ఎక్స్-షోరూమ్తెలంగాణ)జావా 42 ఎఫ్‌జెడ్యూయల్ ఛానల్ ఎబిఎస్అల్లాడీప్ బ్లాక్ మ్యాటీ రెడ్ క్లాడ్రూ. 2,23,142జావా 42 ఎఫ్‌జెడ్యూయల్ ఛానల్ ఎబిఎస్ , అల్లాయ్ డీప్ బ్లాక్ మ్యాటీ బ్లాక్ క్లాడ్రూ.2,23,142జావా 42 ఎఫ్‌జెడ్యూయల్ ఛానల్ ఎబిఎస్ , అల్లాయ్ కాస్మో బ్లూ మ్యాటీరూ. 2,18,142జావా 42 ఎఫ్‌జెడ్యూయల్ ఛానల్ఎబిఎస్అల్లాయ్ మిస్టిక్కాపర్రూ.2,18,142జావా 42 ఎఫ్‌జెడ్యూయల్ ఛానల్ ఎబిఎస్అల్లాయ అరోరా గ్రీన్ ఏస్ ధబ్ల్యు రూ. 2,02,142 జావా 42 ఎఫ్‌జెడ్యూయల్ ఛానల్ ఎబిఎస్ , స్పోక్ అరోరా గ్రీ

# గ్యార్మీ ఉత్సవాలకు హాజరు కావాలని మేయర్‌కు ఆహ్వానం







**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 17:(నవభూమి ప్రతినిధి)**మెయర్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని,ఆవుల జగన్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ కింగ్స్ యూత్ మహమ్మద్ సలీం,షకీల్ యూత్ సభ్యులు.ఈ సందర్భంగా ఈ ఆదివారం వారి ఆద్వర్యంలో నిర్వహించే గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది.ఈరోజు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని,ఆవుల జగన్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ కింగ్స్ యూత్ మహమ్మద్ సలీం,షకీల్, యూత్ సభ్యులు.ఈ సందర్భంగా ఈ ఆదివారం వారి ఆద్వర్యంలో నిర్వహించే గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన మై హెూం నిజాంపేట్ డబుల్ బెడ్రూం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు.ఈ సందర్భంగా వారి పరిసరాలలో కావల్సిన పలు మౌలిక సదుపాయాలు,పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని వినతి పత్రం అందజేశారు.భాగంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17:(నవభూమి ప్రతినిధి)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని నందినగర్‌లోని నివాసంలో ఈరోజు వారిని మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి: మెయిల్ నీలా గోపాల్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17:(నవభూమి ప్రతినిధి):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కార్పొరేటర్లు,అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేషన్ ఆయా డివిజన్లలో పలు అభివృద్ధి పనులు,పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావాల్సిన మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,ఆయా విభాగాల అధికారులు,సీనియర్ నాయకులు,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్, స్థానిక పార్టీ నాయకులు





**కూకట్‌పల్లి, అక్టోబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం బండి రమేష్ శివకు పుష్ప గుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు రమేష్ సూచించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం

### పీఏసీ చైర్మన్, శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





**కూకట్‌పల్లి, అక్టోబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులలో భాగంగా రూ. 2 కోట్ల 74 లక్షల అంచనా వ్యయం తో చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న మురుగు నీటి మల్లింపు పైప్ లైన్ నిర్మాణం పనులను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. చెరువు లో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజి వ్యవస్థ మల్లింపు, పైప్ లైన్ నిర్మాణం పనులకు వేగం పెంచాలన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలన్నారు. చుట్టు పక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మురుగు నీటి మల్లింపు పైప్ లైన్ ద్వారా చెరువులో కలుషిత నీరు కలవకుండా సస్యశ్యామలంగా, చక్కటి ఆహ్లాదకరం గా చెరువు ను పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. చెరువు చుట్టూ పక్కల కాలనీల ప్రజలకు ఎంతగానో సాంత్వన నేటితో చేకూరిందన్నారు. ప్రజల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని పనులు వేగవంతం చేయాలన్నారు. చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి మల్లింపు, పైప్ లైన్ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం, చెరువు యొక్క అలుగు నిర్మాణము, చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నామన్నారు. ఎల్లమ్మ చెరువును సుందరవనం గా, శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది, తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామన్నారు. చెరువులు కలుషితం కాకుండా, కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయిలో సంరక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను, మెస్ చార్జీలను విడుదల చేయాలి

### జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్



**కూకట్‌పల్లి, అక్టోబర్ 17, (నవభూమి ప్రతినిధి):** యుద్ధప్రాతిపదికన, త్వరితగతిన ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను, మెస్ చార్జీలను విడుదల చేయాలని జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ అన్నారు. గురువారం కూకట్ పల్లి జేఎన్టీయూ హెచ్ లో జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. సుమారు 5 సంవత్సరాల నుండి 2020–21 విద్యా సంవత్సరాం నుండి ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను, మెస్ ఛార్జీలను విడుదల చేయటం లేదన్నారు. సుమారు రూ. 8,350 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, దీని కారణంగా కోర్సులు పూర్తయిన విద్యార్థులు అప్పులు చేసి తమ ధృవ పత్రాలను తీసుకోని ఉన్నత చదువు లకు, ఉద్యోగాలకు వెళుతున్నారన్నారు. చదువుతున్న విధ్యార్థులు ఖాళీ సమయం దొరికితే ప్రతి రోజు పోట్ట కూటి కోసం పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ చదువు మీద శ్రద్ధ పెట్ట లేకపోతున్నారన్నారు. ఇప్పటికే డిగ్రీ, పీజీ, ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు మూసివేసి నిరసన తెలుపుతున్నాయన్నారు. ఇదిలానే కోనసాగినట్లయితే ఇంజనేరింగ్ కళాశాలలు సైతం ఈ కళాశాలలు మూసివేసే దశకు చేరుకుంటాయన్నారు. విద్యార్థులు తమ విలువైన విద్యాసంవతారాన్ని కోల్పోయి తీవ్రంగా నష్ట పోతారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు శివకృష్ణ, అనీష్ కుమార్, అర్జున్ గౌడ్, చంద్ర శేఖర్ పటేల్, సాయి కుమార్ రాథోడ్, బ్రహ్మం గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

# భారత్ విభూషణ్ అవార్డు పొందిన సుజిత్ మోహన్‌ను అభినందించిన ఎమ్మెల్యే

**కూకట్‌పల్లి, అక్టోబర్ 17, (నవభూమి ప్రతినిధి )** : భారత్ విభూషణ్ అవార్డు, నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, డాక్టరేట్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తదితర అవార్డులు పొందిన పాపిరెడ్డి నగర్ కు చెందిన కురీపి కుమారుడు సుజిత్ మోహన్ గురువారం తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకెపూడి గాంధీ ని పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ సుజిత్ మోహన్‌ను ఆయన తండ్రి ని అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని ముమ్ముందు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, ఎల్లం నాయుడు, సతీష్ గుప్త, శ్రీకాంత్, సునీల్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఫిట్ నెస్ జిమ్ ఘనంగా ప్రారంభోత్సవం






**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :** హయత్ నగర్ ప్రగతి నగర్ కాలనీలో భారత్ ఫిట్నెస్ జిమ్ ను కార్పొరేటర్.మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ –జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి హయత్ నగర్ సిఐ : పనస నాగరాజు గౌడ్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది వారు మాట్లాడుతూ శారీర దారుఢ్యం కోసం జిమ్ సెంటర్లు అవసరము ఈ ప్రాంత ప్రజలకు ఇంత చక్కటి జిమ్మును అందించిన యాజమాన్యం కొనియాడారు యువత జిమ్ములో ప్రాక్టీస్ చేసి ఆయురారోగ్యంగా ఉండడానికి తోడ్పాటును అందిస్తుంది యాజమాన్యం ముఖ్య అతిథులకు సన్మానం చేశారు వీరు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలందరికీ తక్కువ ఫీజులతో నేర్పిస్తాను ఈ కార్యక్రమానికి వచ్చిన మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో పారందసాయి గంటల ఎల్లారెడ్డి బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను 17–10–2024 రోజున ఉదయం 11.00 గం.లకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో పి.రాజేశ్వర్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృది అధికారి, యం.డి. యాసిన్ అలీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హనుమంత్, వాల్మీకి సంఘం, అధ్యక్షులు, శ్రీ రాజు, ఉపాధ్యక్షులు, రాములు, జనరల్ సెక్రటరీ వాల్మీకి సంఘం నాయకులు వెంకటరమణ, లక్ష్మన్, నర్సిములు, మద్దిలేటి, అయ్యన్న, సుదాకర్, నరసింహం, రవి, వెంకటయ్య, వన్నురప్ప, పి.రాజేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల పట్టివేత



**కూకట్‌పల్లి, అక్టోబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** గంజాయి విక్రయిస్తున్న నలుగురు సాఫ్ట్వేర్ ఇంజనీర్లను బాలానగర్ ఎస్ఓటి పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. కేపీహెచ్ బీ కాలనీ ప్రాంతంలోని మణికంఠ పీజీ హాస్టల్లో ఉండే రాజేష్, రమేష్, సాయి గోపి నాగవంశి లు అనే నలుగురు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు గంజాయి అమ్ము తుండగా, బాలానగర్ ఎస్ఓటి పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 1.600 గ్రాముల ఎండు గంజాయి, 4 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేపీహెచ్ బీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీకి ఎన్నికైన శ్రీ నారాయణ కళాశాల విద్యార్థి

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని శ్రీ నారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న జాజల తనిష్క్ యాదవ్ జాతీయస్థాయి రెజ్లింగ్ టోర్నమెంట్ లో ఎంపిక అయిన సందర్భంగా శ్రీ నారాయణ కళాశాల ప్రిన్సిపల్ రాంబాబు తనిష్క్ యాదవ్ ను అభినందించారు. జాతీయస్థాయి టోర్నమెంట్ అండర్ 19- 70 కేజీల విభాగంలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రం నుండి 32 మంది ఎంపీక కాగా జై భవాని వ్యాయామశాలనుండి జాజల తనిష్క్ యాదవ్ ఎంపికయ్యాడు. తనీష్క్ యాదవ్ ను శంషాబాద్ లోని శ్రీ నారాయణ కళాశాల యాజమాన్యం అభినందిస్తూ, ప్రోత్సహిస్తూ జై భవాని వ్యాయమశాల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ కళాశాల ప్రిన్సిపల్ డా,,రాంబాబు తో పాటు కళాశాల యాజమాన్యం రాజు దేవేందర్, కేశవర్ధన్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



# గత సర్కార్ హయాంలోనే అవినీతి

- పదేళ్లు ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీది
- మూసి ప్రక్షాళన మొదలు పెట్టింది మీ హాయంలోనే
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, అక్టోబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** సమైక్య రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అవినీతి కేసీఆర్ ప్రభుత్వం చేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొమ్మిది నెలల కాలంలో యెనభై వేల కోట్ల రూపాయల అప్పులు చేసారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి మీద రెండు లక్షల అప్పుకి కారణం కెసిఆర్ పాలన కాదా అని సూటిగా ప్రశ్నించారు. తొమ్మిది నెలల్లోనే ఎనభై వేల కోట్ల రూపాయల అప్పులు చేసారని ఈ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుందన్నారు. పదేళ్లు ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల క్రితం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయినపుడు మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల పై చిలుకు అప్పులు చేసి ఈరోజు ప్రతి వ్యక్తి మీద 2లక్షల అప్పుకు కారణం మీరు కాదా అని ప్రశ్నించారు. మా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అరవై తొమ్మిది వేల కోట్లు అప్పు అయితే దాంట్లో యాభై వేల కోట్లు దాదాపుగా మీ గత ప్రభుత్వ అప్పుల వడ్డీలు కట్టేందుకే సరిపోయిందన్నారు. అందులో ఇరవై వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామని, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసేది మీ కళ్ళకు కనపడుతుంటే అసలు ఆ మాటలు అనడానికి మీకు నోరెలా వచ్చిందని అన్నారు. హైదరాబాద్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లుగా నటిస్తూ అనేక అక్రమాలకు తెరలేపిందన్నారు. అక్రమ జీవోలతో బిల్డర్స్ కి ఎక్కువ ఎస్ఎఫ్టి కి ఇచ్చి అక్రమాలకు పాల్పడింది, మూసి ప్రక్షాళన మొదలు పెట్టింది మీరు కాదా కేటీఆర్ అని ప్రశ్నించారు. అప్పుకు కాదు ఏది అనర్హం అన్నట్లుగా ప్రతి దాని మీద అప్పుల కుప్పగా ఈ రాష్ట్రాన్ని తాయారు చేసారన్నారు. మీరు చేసిన పాపాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కడిగే ప్రయత్నం చేస్తుంటే ప్రశ్నించే నైతిక హక్కు మీకు ఎక్కడిదని ప్రశ్నించారు.

# సమాజంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం

■ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 17:** సమాజాన్ని విజ్ఞానవంతంగా తీర్చిదిద్దడంలో కవులు, కళాకారుల పాత్ర కీలకమైనదని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. నల్లగండ్ల హుడా కాంప్లెక్సులో శేరిలింగంపల్లి సాహితీ, సాంస్కృతిక కళా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం కవి సమ్మేళనం, కవుల ఇష్టా గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి కవులు, కళాకారుల పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఎందరో కవుల స్ఫూర్తితో ప్రపంచం సంస్కరించబడుతూ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి గౌరవ అధ్యక్షురాలు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి సభాధ్యక్షత వహించగా అధ్యక్షుడు మోటూరి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్రబాబు అరవా ఆధ్వర్యంలో కవుల ఇష్టాగోష్టి కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ విడి రాజగోపాల్, పారిశ్రామికవేత్త వినోద్ గౌడ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడిబోయిన రామస్వామి యాదవ్ ప్రభృతులు హాజరై శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి భవిష్యత్తు కార్యాచరణ, సాహిత్య, సాంస్కృతిక కళా వికాసం, అభ్యున్నతి అనే





ఆంశంపై డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు, భమిడిపాటి వెంకటేశ్వరరావు, కందూరు చంద్రప్రకాష్ గుప్త, పలువురు కవులు, కళాకారులు తమ సలహాలు, సూచనలను అందించారు. కవి దూత రామ కోటేశ్వరరావు రచించిన సభకు నమస్కారం పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ కవి సమ్మేళనం కార్యక్రమానికి సంస్థ ఉపాధ్యక్షుడు [illegible] జెవి కుమార్ వందన సమర్పణ చేశారు. ఇందులో పలువురు కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## సీఎం కార్యాలయ అనుమతితోనే హెలికాప్టర్ వినియోగం

**హైదరాబాద్, అక్టోబర్ 17, నవ భూమి ప్రతినిధి.** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలయ్యేలా పర్యవేక్షిం చడంతో పాటు సమయాన్ని ఆదా చేయడానికి రాష్ట్రం లోని పలు జిల్లాల పర్యటనకు హెలికాప్టర్ సేవలను రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రి కార్యాలయ అనుమతుల తోనే ఉపయోగించుకోవడం జరుగుతుంది. దీనిలో భాగంగానే, తానూ కూడా పలు జిల్లాలలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, సమీక్ష సమావేశాలకు వెళ్లిన సందర్భంగా ముఖ్యమంత్రి కార్యాలయ అనుమతితోనే హెలికాప్టర్ సేవలను ఉపయోగించానని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి స్పష్టం చేశారు. వరదల సందర్భంగా కేంద్ర మంత్రుల పర్యటనలకు, సహాయ పునరావాస చర్యలకు, గణేష్ నిమజ్జనం సాఫీగా జరగడానికి హెలికాప్టర్ సేవలను ఉపయోగించుకోవడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ఈ క్రమంలోనే తానూ, గత నాలుగు నెలల్లో ఇతర మంత్రులతో కల్సి 7 సార్లు హెలికాప్టర్ సేవలను ఉపయోగించుకున్నట్లు కోమటి రెడ్డి తెలియచేసారు. తానూ అధికారిక సమావేశాలకు ఇతర మంత్రులతో కలసి వెళ్ళడానికి , తనకుగానీ . ఇతర మంత్రులకు గానీ ఏ సందర్భంలోనూ హెలికాప్టర్ సేవలను ఉపయోగించుకోవడానికి ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతి నిరాకరించలేదని మంత్రి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## చందానగర్ సర్కిల్‌లో వాల్మీకి జయంతి

### పూలమాల అర్పించిన డీసీ మోహన్ రెడ్డి





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 17:** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా చందానగర్ సర్కిల్-21 కార్యాలయంలో గురువారం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఎంతో విశిష్టత కలిగిన రామాయణం రచించిన కవి, ఋషిగా పేరు ప్రఖ్యాతులు పొందిన వాల్మీకి విశిష్టతను గుర్తు చేసుకున్నారు. ఈ వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవిఎస్ రాజు, ఎఎంఓహెచ్ డాక్టర్ కెఎస్ రవి, ఎఎంసి విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్-నవభూమి:** దుండిగల్ మున్సిపల్ బిఆర్ ఎస్ బిసి సేల్ అధ్యక్షులు అనబోయిన రాజశేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజశేఖర్ యాదవ్ బిఆర్ ఎస్ కౌన్సిల్ కృష్ణ రాజశేఖర్ యాదవ్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## విడాకులు తీసుకున్నా వదలని సైకో టెకీ

■ సోషల్ మీడియాలో భార్య నగ్న ఫోటోలు

■ అరెస్టు చేసిన మాదాపూర్ పోలీసులు




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 17:** ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి పెళ్లి చేసుకుని భార్యను చిత్రహింసలకు గురిచేశాడు. సైకోగా మారిన భర్త వేధింపులు తాళలేక వివాహం జరిగిన రెండేళ్లకే ఆమె విడాకులు తీసుకుంది. వైవాహిక జీవితం గడిపిన సమయంలో విచిత్రమైన మనస్తత్వంతో మానసికంగా, శారీరకంగా వేధించిన భర్త విడాకులు తీసుకున్న తర్వాత కూడా ఆమెను వదలలేదు. వీరిద్దరూ కలిసి ఉన్న సమయంలో దొంగచాటుగా తీసిన నగ్న ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టి రాక్షసానందం పొందాడు. మానసిక ప్రశాంతత కోల్పోయి విసిగిపోయిన ఆమె చివరికి మాదాపూర్ పోలీసులను ఆశ్రయించింది. ఈ సైకో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని మాదాపూర్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి.

సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ మండలం, వేపల సింగారం గ్రామానికి చెందిన బేత తిరుమలరెడ్డి (30) గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్ వేర్ సంస్థలో పనిచేస్తున్నాడు. 2021లో అదే గ్రామస్తురాలైన సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న యువతిని పెళ్లి చేసుకున్నాడు. వివాహం అనంతరం భార్యను శారీరకంగా, మానసికంగా చిత్రవధకు గురి చేయడం మొదలుపెట్టాడు. అతను సైకోగా మారి చిత్ర విచిత్రంగా ప్రవర్తించడంతో ఆమె భరించలేక కోర్టును ఆశ్రయించి 2023లో విడాకులు తీసుకుంది. విడాకులు తీసుకున్న తర్వాత కూడా ఫేస్ బుక్, వాట్సాప్, సోషల్ మీడియాలో ఆమె అశ్లీల చిత్రాలను పోస్ట్ చేసి వేధింపుల పర్వం కొనసాగించాడు. వేర్వేరు మొబైల్ నెంబర్ల ద్వారా బాధితురాలి తండ్రి, బావ, ఆమె బంధువులు, గ్రామస్తులకు వాట్సాప్ లో నగ్న ఫోటోలను పంపించి తన శాడిజాన్ని నిరూపించుకున్నాడు. అతని ఆగడాలు భరించలేక చివరికి ఫిబ్రవరి 23న మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బేత తిరుమలరెడ్డిపై సెక్షన్ 66ఈ, 67ఎ ఆఫ్ ఐటి యాక్ట్-2000, 2008 ప్రకారం కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నెంబర్ 248/2024 ప్రకారం దర్యాప్తు చేపట్టిన మాదాపూర్ పోలీసులు నిందితుడు బేత తిరుమలరెడ్డిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపించారు.

## నన్ను తొలగించేది మల్లారెడ్డి కాదు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘానికే అధికారం: ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17: (నవభూమి ప్రతినిధి)** జిల్లా ఇన్చార్జి ఉన్న ఎస్ మల్లారెడ్డి కార్పొరేషన్ అధ్యక్షుడిగా పని చేసిన నన్ను తొలగించాలంటే రాష్ట్ర క్రమశిక్షణ సంఘం మాత్రానికి అధికారం ఉంటుంది. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం ప్రకారం క్రమశిక్షణ సంఘానికి ఫిర్యాదు వెళ్తే వారు విచారించి నిర్ణయం తీసుకుంటారు కానీ, వ్యక్తిగత కక్షతో జిల్లా ఇంచార్జ్ కొందరు పార్టీ పెద్దలు టిఆర్ఎస్ నాయకులతో కలిసి చేసే కుట్రని తిప్పికొడతాం, మేము ఎప్పటికీ భారతీయ జనతా పార్టీ కార్యకర్తనే, నన్ను తొలగించాలంటే ఈ జిల్లా మున్సిపల్ స్థాయి నాయకులకి ఆ అర్హత లేదని బిజెపి రాజ్యాంగం చదువుకొని ప్రవర్తించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలుప్రజా సంపద విషయంలో పోరాటం ఆపేది లేదని పేర్కొన్నారు.